క్లుప్తంగా

బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

హసన్‌పర్తి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 6, 7, 8, 9వ తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు భీమారంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ హేమలత తెలిపారు. 2024 –2025వ సంవత్సరానికి గాను అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 23వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. వివరాలకు www.tswreis.in అనే వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు.

సోమనర్సయ్యకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగ పరిశోధకుడు సముద్రాల సోమనర్సయ్యకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. యాన్ అనాలసిస్ ఆన్ ఆంత్రోపోమెట్రిక్ మెసర్‌మెంట్స్ అండ్ ఫిజికల్ కాంపోనెంట్స్ అమాంగ్ జూనియర్ వాలీబాల్ ప్లేయర్స్ ఇన్ రిలేషన్ టూ థెయిర్ పెర్‌ఫార్మెన్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి సోమనర్సయ్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. వరంగల్ కిట్స్‌లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ రమేష్ పర్యవేక్షణలో సోమనర్సయ్య తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

బీజేపీ వరంగల్ తూర్పు జోనల్ ఇన్‌చార్జ్‌ల నియామకం

వరంగల్: బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదేశాల మేరకు జోనల్ ఇన్‌చార్జ్‌లను నియమిస్తున్నట్లు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తూర్పులోని 24 డివిజన్లకు 8మంది జోనల్ ఇన్‌చార్జ్‌లుగా గోకె వెంకటేష్, తాబేటి వెంకట్‌గౌడ్, ఇ.రఘునారెడ్డి, ఎం.సుమన్ కత్రి, మంద శ్రీనివాస్, కందిమళ్ల మహేష్, గడల కుమార్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

ఇంటర్నేషనల్ క్రీడాకారుడికి ఘన సన్మానం

కాజీపేట రూరల్: కాజీపేట 47వ డివిజన్ బాలాజీనగర్‌కు చెందిన ఇమ్మడి ప్రేమ్‌కుమార్‌ను స్థానికులు సోమవారం సన్మానించారు. ఇటీవల థాయ్‌లాండ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ అథ్లెటిక్, షాట్‌పుట్, జావెలిన్ త్రో పోటీల్లో దేశం నుంచి పాల్గొని మూడు బంగారు పథకాలు, ఒక కాంస్య పతకాన్ని ప్రేమ్‌కుమార్ సాధించారు. ఈమేరకు బాలాజీనగర్ సొసైటీ సభ్యులు ఆయనను అభినందించారు.

యువకుడి ఆత్మహత్య

హసన్‌పర్తి: నగరంలోని ఒకటవ డివిజన్ పలివేల్పులకు చెందిన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వైద్యుడి నిర్లక్ష్యం వల్ల బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు రాసిన సూసైడ్ నోట్ మృతుడి వద్ద లభ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. పలివేల్పులకు చెందిన పసునూరి దేవేందర్ (27) కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కాకతీయ మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ వైద్యుడిని సంప్రదించాడు. వైద్యుడు సరైన వైద్యం అందించకపోవడం(నిర్లక్ష్యంగా)తోనే తాను చనిపోతున్నట్లు సూసైడ్ నోట్‌లో దేవేందర్ పేర్కొన్నారు. ఈమేరకు గ్రామశివారులోని ఈదుల కుంట చెరువు వద్ద ఓ చెట్టుకు ఉరి వేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

వ్యక్తిగత కారణాలతో మరో యువకుడు..

హసన్‌పర్తి: వ్యక్తిగత కారణాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. యాదవనగర్ సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వలో దూకి సోమవారం రాత్రి బలవన్మరణానికి పాల్పడ్డారు. యాదవనగర్‌కు చెందిన సాయి (27) కొంత కాలంగా వ్యక్తిగత కారణాల వల్ల మానసిక వేదనకు గురవుతున్నాడు. ఈక్రమంలో ఎస్సారెస్పీ కాల్వలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడం వల్ల కొట్టుకుపోయిన మృతదేహం కోసం గాలిస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

పోలీసుల సాయం.. విద్యార్థికి ధైర్యం

రామన్నపేట: రామన్నపేటకు చెందిన సిలువేరు హనీ సోమవారం పరీక్ష రాసేందుకు బ్యాంకు కాలనీలోని ఎస్ఆర్ హైస్కూల్‌కు చేరుకుంది. తీరా అక్కడికి వచ్చాక తెలిసింది తన సెంటర్ ఎల్లంబజార్ పటాక్ మహల్‌లోని ఎస్ఆర్ హైస్కూల్‌లో అని.. దీంతో ఆమె ఆందోళన చెందింది. అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు హనీని గమనించి పరీక్ష సమయానికి 5 నిమిషాలు మాత్రమే ఉండడంతో.. సీఐ తుమ్మ గోపీ స్వయంగా తన పోలీసు వాహనంలో పరీక్ష కేంద్రానికి చేర్చారు. చివరి నిమిషంలో విద్యార్థి భావోద్వేగానికి గురికాగా సీఐ గోపీ.. ధైర్యం చెప్పి పరీక్ష హాల్‌లోకి పంపించారు.

కూరగాయల మార్కెట్‌లో దారేది..?

- గంపలు అడ్డంగా పెడుతున్నా పట్టించుకోని సిబ్బంది
- అవస్థలు పడుతున్న వినియోగదారులు



లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో దారిలేకుండా అడ్డుగా ఉన్న దుకాణాలు (వృత్తంలో)

వరంగల్: వరంగల్ లక్ష్మీపురం మార్కెట్‌లో నడిచేందుకు దారిలేకుండా పోవడంతో కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్‌లో చిల్లర వ్యాపారులకు ఓపెన్ స్థలంలో అధికారులు ప్లాట్లు కేటాయించారు. కేటాయించిన స్థలంలోనే వ్యాపారం చేయాలన్న నిబంధన పెట్టినప్పటికీ అమలు కావడం లేదు. మోడల్ మార్కెట్‌లో మడిగెలు (షట్టర్లు), కవర్ షెడ్‌లో ప్లాట్‌ఫాంలను కమీషన్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారులకు అధికారులు కేటాయించారు. పాత కూరగాయ మార్కెట్‌లో తమకు కూడా స్థలం కేటాయించాలని అప్పటి ప్రజాప్రతినిధులను మినీ హోల్‌సేల్, చిల్లర వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు మినీ హోల్‌సేల్, చిల్లర వ్యాపారులకు సుమారు 250వరకు ప్లాట్లను మార్కెట్ అధికారులు కేటాయించారు. ప్లాట్లు పొందిన వ్యాపారులు వారికి కేటాయించిన స్థలం కంటే రెట్టింపు స్థలాన్ని ఆక్రమించడంతో ప్లాట్ల మధ్య ఉండాల్సిన దారిలేకుండా పోయింది. కవర్ షెడ్‌లో వ్యాపారం చేస్తున్నవారు లోపలకు వెళ్లేందుకు దారి వదలడంతో వారు నష్టపోతున్నారని సమాచారం. ఓపెన్ స్థలంలో ప్లాట్లు పొందిన వారు ఒకరిని చూసి ఒకరు ఎక్కువ స్థలాన్ని ఆక్రమిస్తూ కూరగాయల గంపలను పోటీపడి పెట్టడం వల్ల వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం నడిచేందుకు కూడా దారి వదలడం లేదు. ఇంత జరుగుతున్నా మార్కెట్‌లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్లాట్లు పొందిన వ్యాపారులు వారికి కేటాయించిన స్థలంలోనే వ్యాపారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెట్ ఉన్నతాధికారులను వినియోగదారులు కోరుతున్నారు.

పోలీసులకు ప్రజలు సహకరించాలి



కాజీపేట: సిబ్బందితో కలిసి కవాతు నిర్వహిస్తున్న ఏసీపీ



మడికొండలో కవాతులో పోలీసులు

కాజీపేట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని ఏసీపీ తిరుమల్ రావు పిలుపునిచ్చారు. కాజీపేట పట్టణంలోని పలు కాలనీల్లో సాయుధ పోలీసు బలగాలతో కలిసి సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా సోషల్ మీడియా వాడకంపై నియంత్రణ ఉంటుందని చెప్పారు. సీఐ వై.సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ నాగబాబు ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో దర్గా కాజీపేట, ఫాతిమానగర్, ప్రశాంత్‌నగర్, విష్ణుపురి, సోమిడి, బాపూజీనగర్ తదితర కాలనీల మీదుగా ర్యాలీ తీశారు. కవాతులో ఎస్సై శివకృష్ణ, లవన్‌కుమార్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటెయ్యాలి

మడికొండ: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని మడికొండ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ సూచించారు. ఈమేరకు మడికొండలో ప్రధాన రోడ్ల వెంట సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజబాబు, దివ్య, పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



కాశిబుగ్గ: కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో ఓరుగల్లు సౌందర్య లహరి భక్త మండలి ఆధ్వర్యంలో సోమవారం సౌందర్య లహరి స్తోత్ర పారాయణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలి బాధ్యులు శోభారాణి, అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన పారాయణంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు బయ్యస్వామి, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, బొమ్మగాను కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సేవ చేసే అవకాశం ఇవ్వండి



నయీంనగర్: వరంగల్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని, తనకు కాంగ్రెస్ వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని చింత ప్రవీణ్ (ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అమెరికా) కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవీణ్ మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు వస్తే విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో పార్లమెంట్ నియోజకవర్గాన్ని ముందుంచుతానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చింత ప్రకాష్, జాఫర్ బాబా, చింత రాజు, దశరథం, శివకుమార్, నవీన్, రవికుమార్ పాల్గొన్నారు.

కనులపండువగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

కాజీపేట: చైతన్యపురికాలనీ పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం వేదపండితుల ఆధ్వర్యంలో యాగశాలలో హోమంలో అగ్ని ప్రతిష్ఠ, ధ్వజస్తంభం వద్ద ధ్వజారోహణం చేసి మూర్తి కుంభస్థాపనం చేశారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పంజాల అశోక్‌కుమార్, మేజర్ వడ్డెపల్లి నరేందర్.. భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు, వాయిద్యాలతో ఉత్సవ విగ్రహాలను ఆలయ పండితులతో కలిసి శేష వాహనంపై పుర వీధుల్లో ఊరేగించారు. పండితులు భేరీపూజ, దేవతాహ్వానం, నిత్యహోమం, శ్రీమద్రామాయణ వెంకటాచల మహత్య పారాయణం, సామూహిక లక్ష్మి అర్చనలు జరిపించారు. మంగళవారం రాత్రి జరగనున్న స్వామి వారి కల్యాణ మహోత్సవానికి వధువరూల పక్షాన కాలనీ పెద్దలు, అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. అర్చకుడు శ్రీనివాసాచార్యులు దేవతామూర్తులకు అభిషేకాలు, అర్చనలు చేశారు.

బీజేపీలో చేరిక



కాశిబుగ్గ: డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు క్యాంప్ కార్యాలయంలో నగరంలోని 42వ డివిజన్ లెనిన్‌నగర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ప్రదీప్‌రావు ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు తంగెళ్లపల్లి శివ, రవితేజ, యాకయ్య, సన్నీ, సాయితేజ, సంతోష్, సమ్మయ్య, యశ్వంత్, విజయలక్ష్మి, కోమల, మంజుల, ఉపేంద్ర, శ్రీలక్ష్మి, బక్కి రంజిత్, చాపల నాగరాజు, టింకు, తదితరులు పాల్గొన్నారు.

‘జంగా’కు అభినందనల వెల్లువ



కాజీపేట: రాఘవరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు



మడికొండ: శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కాజీపేట: తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్, సీడ్స్, గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జంగా రాఘవరెడ్డిని కాజీపేటలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సందెల విజయ్‌కుమార్, సుంచు చంద్రయ్య, బోయిని కుమార్‌యాదవ్, కె.నాగేష్, గంగుల రాజిరెడ్డి, రావుల విద్యాసాగర్, సత్యవరం మధుకర్, ఇమ్మడి బాబు పాల్గొన్నారు.

47వ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో..

కాజీపేట రూరల్: జంగా రాఘవరెడ్డిని టేకులగూడెంలోని తన స్వగృహంలో బాపూజీనగర్ 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, రావుల విద్యాసాగర్, ఇమ్మడి బాబు, కాసర్ల నాగేష్, గంగుల రాజిరెడ్డి, అశోక్, సత్యవరం మధుకర్, చిన్న సురేందర్, విక్రాంత్, సాయిరాజ్, అశోక్, అర్చన, ప్రగతి, వంశీ, చింటూ, ప్రేమ్, అఖిల్, హేమంత్, సమ్మయ్య పాల్గొన్నారు.


మడికొండ నాయకుల శుభాకాంక్షలు

మడికొండ: జంగా రాఘవరెడ్డిని ఆయన స్వగ్రామం టేకులగూడెంలో మడికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బిల్ల రవీందర్, గుర్రం అమర్‌నాథ్, లుమేష్, రసజ్ఞ, పవన్, సాయి, భరత్, వరణ్, తదితరులు పాల్గొన్నారు.

చందా పేరుతో వసూళ్లు

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేగేట్ ప్రాంతంలోని ఓ కాలనీలో గుడి నిర్మాణం జరిగింది. ఈనెలలో ఆలయ ప్రారంభోత్సవం చేసేందుకు ఉత్సవ కమిటీ సిద్ధమవుతోంది. ఈక్రమంలో భక్తిపేరుతో బలవంతపు వసూళ్లకు ఉత్సవ కమిటీ సభ్యులు తెగబడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడిగినంత ఇచ్చుకోలేమని ప్రాధేయపడినా వదలడం లేదని వాపోతున్నారు. వేడుకల పేరుతో ఎప్పుడుపడితే అప్పుడు బలవంతంగా చందాలు వసూలు చేయడం వల్ల ఆర్థిక భారంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. భక్తితో ఇచ్చే డబ్బులు తీసుకెళ్లకుండా రూ.1016లకు తగ్గొద్దంటూ హుకుం జారీ చేస్తున్నారని తెలిపారు. చందాల పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

‘యాదవ్’ను కలిసిన వినియోగదారుల ప్రతినిధులు



ఎస్ఎస్‌పీ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వినియోగదారుల సంఘాల ప్రతినిధులు

హన్మకొండ: బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సౌత్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎస్ఎస్‌పీ యాదవ్‌ను వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సంఘాల సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లెపాడు దామోదర్, ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పిడతల రమేష్‌రెడ్డి, చెన్నై నగర శాఖ అధ్యక్షుడు ఏకే.ప్రకాష్ కలిశారు. చెన్నైలోని బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ కార్యాలయంలో సౌత్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ఎస్‌పీ యాదవ్‌తో వినియోగదారుల సంఘాల ప్రతినిధులు సోమవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో 41 హాల్ మార్కింగ్ సెంటర్లు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 5 హాల్ మార్కింగ్ సెంటర్ల పనితీరు, బంగారు ఆభరణాలపై నాణ్యత గుర్తు హెచ్‌యూఐడీ, వెండి ఆభరణాలలో 50శాతం వరకు కల్తీ, వస్తు నాణ్యతపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వ కళాశాలల్లో ‘స్టాండర్డ్స్ క్లబ్‌ల’ ఏర్పాటుతో పాటు పలు అంశాలపై చర్చించినట్లు దామోదర్ తెలిపారు. వెండి ఆభరణాల్లో 50 శాతం వరకు కల్తీ జరుగుతోందని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వెండిని ఎక్కువశాతం కొనుగోలు చేసేవారు పేద, మధ్యతరగతి ప్రజలే అని అన్నారు. ఈ క్రమంలో వెండి ఆభరణాలపై కూడా ‘హాల్ మార్కింగ్ తప్పనిసరి’ విధానం అవసరమేనని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యాదవ్ అభిప్రాయపడ్డారని దామోదర్ తెలిపారు.

బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడి

ఖిలా వరంగల్: మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం దాడులు చేసి రూ.15,760 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు తెలిపారు. ఈమేరకు నిందితులు పండరి రమేష్, బొంత సంపత్, మట్ల విద్యాసాగర్‌పై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు నిమిత్తం మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్యకు అప్పగించినట్లు తెలిపారు.

ఒలింపియాడ్‌లో రెనాల్డ్స్ విద్యార్థుల ప్రతిభ



ఖిలా వరంగల్: ఐఎన్ఎస్ఓ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో వరంగల్ శంభునిపేటలోని రెనాల్డ్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని యాజమాన్యం తెలిపింది. ఈమేరకు రెనాల్డ్స్ పాఠశాల ఆవరణలో ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, కోఆర్డినేటర్ మహేష్, శ్రీహరి, ఎంజీఎం రాజేశ్వర్‌రెడ్డి, డీన్ వెంకటేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ కావ్య తదితరులు పాల్గొన్నారు.

వేసవి ప్రణాళికలను నివేదించండి



రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్ అర్బన్: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేసి నివేదించాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేసవి నేపథ్యంలో యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. వరంగల్ బల్దియా నుంచి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ.. నగరంలోని 66 డివిజన్ల వ్యాప్తంగా అనుసరిస్తున్న విధానాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, ఈఈలు రాజయ్య, బిఎల్.శ్రీనివాస్‌రావు, సంజయ్ కుమార్, శ్రీనివాస్, డీఈలు రవికుమార్ సారంగం, రవికిరణ్, రంగారావు, సాంకేతిక నిపుణులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లు, ఫిల్టర్‌బెడ్ల తనిఖీ..

వేసవిలో వరంగల్ నగర వ్యాప్తంగా నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ఇంజనీర్లు, అధికారులతో కలిసి ధర్మసాగర్, వడ్డేపల్లి రిజర్వాయర్లు, ఫిల్టర్‌బెడ్లను ఆమె తనిఖీ చేశారు.

‘నామినేటెడ్’లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం



కేయూ క్యాంపస్: మాట్లాడుతున్న మంద నరేష్

కేయూ క్యాంపస్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 37మందికి నామినేటెడ్ పదవులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని, అందులో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగిందని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ వాపోయారు. కాకతీయ యూనివర్సిటీలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తన సామాజిక వర్గానికే ఎక్కువగా నామినేటెడ్ పదవులు ఇచ్చారని అన్నారు. నామినేటెడ్ పదవుల వ్యవహారంలో సీఎం పునరాలోచించి న్యాయం చేయాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. సమావేశంలో ఏబీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు మచ్చ పవన్‌కల్యాణ్, పృథ్వీరాజ్, వివేక్, సునీల్, వెంకటేష్, సాయికిరణ్, శ్రీకాంత్, శేఖర్, సురేష్, కిరణ్ పాల్గొన్నారు.

హన్మకొండ: నామినేటెడ్ పదవుల్లో మాదిగ, మాదిగ ఉప కులాలకు అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్–టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్ ఖన్నా అన్నారు. హనుమకొండ సుబేదారిలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సంకకు డప్పు కట్టుకుని ఊరూరా తిరుగుతూ ప్రజలను ఆటపాటలతో మాదిగజాతి చైతన్యవంతం చేసిందని గుర్తుచేశారు.సమావేశంలో నాయకులు మేడ స్వామి, సిలువేరు సుధాకర్, పాడిశెట్టి ప్రతాప్, పోగుల రాకేష్, గంగారపు యశ్వంత్, గిన్నారపు అనిల్‌కుమార్, తిరుపతి, జయరాజ్, దారా విజయ్‌కాంత్, కుమార్, సురేందర్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

నయీంనగర్: బడుగు, బలహీన వర్గాలు, పేదల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. 53వ డివిజన్ లష్కర్ సింగారంలో రేణుకుంట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, అశోక్‌రావు, బాబా బాయ్, కావ్య, మహేందర్, బంక సరళ, పుల్ల చిన్నా, నద్దునూరి రవి, ఎర్ర సంజీవ, బొక్క రవి, సిలువేరు కిరణ్, రేణుకుంట్ల కిరణ్, నవీన్, భర్తపురం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అధిక మెజారిటీతో గెలిపించాలి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: వరంగల్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మ రామకృష్ణారెడ్డి, వంగపహాడ్ మాజీ సర్పంచ్ ఎల్లావుల రాజేందర్ యాదవ్, దళిత సాహిత్య అకాడమీ జిల్లా అధ్యక్షుడు గాజుల గోవర్ధన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మాత్రమే మిగులుతారని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్, నర్సింహారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి శేఖర్‌రావు, వార్డు మాజీ సభ్యుడు శివరాం, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు వర్సిటీల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మణితేజ

హన్మకొండ: ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ వరంగల్ మహానగర అధ్యక్షుడు నాగారం మణితేజ డిమాండ్ చేశారు. హనుమకొండ నక్కలగుట్టలో తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మణితేజ మాట్లాడుతూ ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. 2018లో తెలంగాణ ప్రైవేటు యూనివర్సిటీ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఇందులో రిజర్వేషన్లను అమలుకు కేసీఆర్ సర్కారు నిరాకరించిందని విమర్శించారు. ప్రైవేట్ యూనివర్సిటీల్లో చదవాలని ఆశపడే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు లేకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో వరికుప్పల సాంబరాజు, శివరాత్రి శ్రీకాంత్, అంబాల హరికుమార్, రామంచ శ్రీసాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు చేయూతనందిస్తా..



సీఐని సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

హసన్‌పర్తి: వయోవృద్ధులకు చేయూతనందిస్తానని పోలీస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజీవను సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సంజీవ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, విద్యారణ్యపురి ప్రతినిధులు కజాంపురం దామోదర్, తేరాల యుగంధర్, గంటి సాంబయ్య, మలహాల్‌రావు, రవీందర్, వెంకటయ్య, శివాజీ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.